ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 07.10.2026 సమయం: 19.05 గంటలు

ముఖ్యాంశాలు

1. సాంకేతికత అనేది - సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి సాధనంగా మారాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చెప్పారు.

2. ప్రపంచవ్యాప్త సంక్షోభాలు ఉన్నప్పటికీ భారత్ ప్రపంచంలోని ఐదు అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా కొనసాగుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తెలిపారు.

3. దేశ అభివృద్ధి ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో నేడు మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి అన్నారు.

4. రష్యన్ క్షిపణులు, డ్రోన్లతో ఉక్రెయిన్ ప్రాంతాలపై చేసిన దాడుల్లో నలుగురు పిల్లలతో సహా 19 మంది మరణించగా, మరో 60 మంది గాయపడ్డారు.

----------------------------

**PM- INTEACTION GSMA**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ న్యూఢిల్లీలోని సేవా తీర్థ్ లో ఇండియా మొబైల్ కాంగ్రెస్ 2026 సన్నాహకంగా గ్లోబల్ సిస్టమ్ ఫర్ మొబైల్ కమ్యూనికేషన్స్ అసోసియేషన్ బోర్డు సభ్యులతో సమావేశమయ్యారు. GSMA అనేది మొబైల్ ఆపరేటర్లు అనుబంధ పరిశ్రమలను ఏకం చేసే ఒక అంతర్జాతీయ సంస్థ. ఈ సమావేశంలో మాట్లాడుతూ మోదీ.... సాంకేతికత అనేది సమ్మిళిత, సుస్థిర అభివృద్ధికి సాధనంగా మారాలని చెప్పారు. సమాజంలోని ఏ వర్గమూ వెనుకబడిపోకుండా ఉండేందుకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం ఎంతో అవసరమని అన్నారు. ముఖ్యంగా గ్లోబల్ సౌత్ దేశాల కోసం

టెక్నాలజీని, డిజిటల్ సేవలను మరింత చౌకగా, అందుబాటులోకి తేవాల్సిన అవసరాన్ని మోదీ గుర్తుచేశారు. డిజిటల్ వ్యత్యాసం పెరగకుండా టెక్నాలజీని అట్టడుగు స్థాయికి చేరవేయాల్సిన ప్రాముఖ్యతను ప్రధాని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాలకు డిజిటల్ పబ్లిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఒక పరివర్తనాత్మక శక్తిగా ఉంటుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. పెరుగుతున్న డిజిటల్, సైబర్ మోసాల సవాల్‌ను ప్రస్తావిస్తూ.. ఈ సమస్యకు టెక్నాలజీ ఆధారిత పరిష్కారాలు అవసరమని చెప్పారు. మోసపూరిత కాల్స్ గురించి ప్రజలను అప్రమత్తం చేయడానికి వినియోగదారులకు నిరంతర అవగాహన సందేశాలు పంపాలని సూచించారు. ఈ సమావేశంలో కేంద్ర కమ్యూనికేషన్ల శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియాతో పాటు కమ్యూనికేషన్ల శాఖ సహాయ మంత్రి డా. పెమ్మసాని చంద్రశేఖర్, ఇతర సీనియర్ ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

**NSD**

------------------------

**RAJNATH INDIA ECONOMY**

ప్రపంచవ్యాప్త సంక్షోభాలు ఉన్నప్పటికీ భారత్ ప్రపంచంలోని ఐదు అగ్ర ఆర్థిక వ్యవస్థలలో ఒకటిగా కొనసాగుతోందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని ఘజియాబాద్‌లో జరిగిన వికసిత భారత్ సంకల్ప సభను ఉద్దేశించి మాట్లాడుతూ ఆయన... భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా మార్చడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. పశ్చిమాసియా సంక్షోభం తలెత్తి ఉండకపోతే, భారత ఆర్థిక వ్యవస్థ - పరిమాణం పరంగా ప్రపంచంలో మొదటి మూడు స్థానాల్లో ఉండేదని తెలిపారు. ప్రస్తుతం దేశ ఆర్థిక వ్యవస్థ 7.4 శాతం వృద్ధి రేటుతో దూసుకుపోతోందని రాజ్‌నాథ్ సింగ్ వెల్లడించారు.

**BYTE- RAJNATH SINGH**

**NSD**

------------------------

**GST COUNCIL- MEETING**

కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన 57వ జీఎస్‌టీ కౌన్సిల్ సమావేశం రేపు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో జరుగుతుంది. ఈ సమావేశంలో జీఎస్‌టీ వివాదాలను పరిష్కరించడానికి, ఇన్‌పుట్ ట్యాక్స్ క్రెడిట్ ప్రవాహాన్ని మెరుగుపరచడానికి విధానపరమైన సంస్కరణలపై చర్చిస్తారు. నిబంధనల అమలు సమయాన్ని, ఖర్చును తగ్గించడమే దీని ప్రధాన ఉద్దేశం. జీఎస్‌టీ వ్యవస్థలో తదుపరి సంస్కరణల కోసం ప్రభుత్వం ఐదు అంశాలతో కూడిన ప్రణాళికను ప్రతిపాదించనుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ వర్గాలు తెలిపాయి. ఈ సంస్కరణలు జీఎస్‌టీ వ్యవస్థలోని ప్రస్తుత పరిపాలనాపరమైన అభ్యంతరకర అంశాలను సులభతరం చేయడానికి, ముఖ్యంగా చిన్న వ్యాపారాలపై నిబంధనల అమలు భారాన్ని తగ్గించడానికి ఉద్దేశించబడ్డాయి. ఈ ఐదు అంశాల ప్రతిపాదనలో ప్రక్రియాపరమైన సంస్కరణలు, నిర్మాణపరమైన సంస్కరణలు, జీవన, వ్యాపార సౌలభ్యం, సేవల ఎగుమతులు, ఈ-కామర్స్ అంశాలు ఉన్నాయి.

**NSD**

-------------------------

**ANNPURNA - WOMEN SAFETY**

దేశ అభివృద్ధి ప్రయాణాన్ని తీర్చిదిద్దడంలో నేడు మహిళలు కీలక పాత్ర పోషిస్తున్నారని కేంద్ర మహిళా, శిశు అభివృద్ధి శాఖ మంత్రి అన్నపూర్ణ దేవి అన్నారు. న్యూఢిల్లీలో జరిగిన ప్రొటెక్షన్ ఆఫీసర్ల జాతీయ సదస్సునుద్దేశించి మాట్లాడుతూ ఆమె..... దేశంలోని తల్లులు, అక్కచెల్లెళ్లు, కుమార్తెలు సాధికారత సాధించి, సురక్షితంగా ఉన్నప్పుడే వికసిత్ భారత్ సంకల్పం నెరవేరుతుందని పేర్కొన్నారు. మహిళలకు భద్రత, గౌరవ భావాన్ని కల్పించడమే ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత అని ఆమె తెలిపారు. దేశ శక్తి - మహిళా శక్తిలోనే ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గట్టిగా నమ్ముతున్నారని ఆమె చెప్పారు. ప్రతి ఇల్లు సురక్షితంగా ఉండేలా

చూడటం, బాధితులందరికీ సత్వర న్యాయం అందించడం ప్రభుత్వ లక్ష్యమని మంత్రి వెల్లడించారు.

**NSD**

-------------------------

జంతర్ మంతర్

సీఈసీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి చేస్తున్న ఆందోళనలో భాగంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో సహా పలువురు ఎంపీలను ఢిల్లీ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సాయంత్రం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న కూటమి ఎంపీలను ఆందోళన విరమించుకోవాలని పోలీసులు పలుసార్లు విన్నవించారు. కానీ, ఎంపీలు వెనక్కి తగ్గకుండా నిరసన కొనసాగించడంతో ఈ చర్య తీసుకున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు. బలవంతంగా వారిని వాహనాల్లోకి ఎక్కించారు.

**DESK**

------------------------------

**JITENDRA - HINDI ADVISORY**

హిందీని రుద్దడం ద్వారా కాకుండా ఉపాధి, వృత్తిపరమైన అవకాశాలను కల్పించడం ద్వారా ప్రోత్సహించాలని సిబ్బంది, ప్రజా ఫిర్యాదుల శాఖ సహాయ మంత్రి డా. జితేంద్ర సింగ్ చెప్పారు. హిందీ సలహా కమిటీ మూడవ సమావేశంలో మాట్లాడుతూ ఆయన.... హిందీ భాష ద్వారా ఉపాధి, కెరీర్ అవకాశాలు లభిస్తే దాని వాడకం సహజంగానే పెరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బంది, శిక్షణ శాఖ కి చెందిన కౌశల్ పత్రికను కూడా మంత్రి ప్రారంభించారు. ప్రభుత్వ పనుల్లో అనువాద నాణ్యత మెరుగుపడిందని, సాంకేతికంగా సున్నితమైన రంగాలతో పాటు అనువాదాలను మెరుగుపరచడంలో సాంకేతికత, కృత్రిమ మేధా ఆధారిత వ్యవస్థలు, పెద్ద ఎత్తున అందుబాటులో ఉన్న డేటా - కీలక పాత్ర పోషిస్తున్నాయని తెలిపారు. శాఖకు

తగిన సలహాలు, మార్గదర్శకాలను అందించడంలో హిందీ సలహా కమిటీ - కీలక పాత్ర పోషిస్తుందని వెల్లడించారు. సభ్యులు తమ ఆలోచనలను లిఖితపూర్వకంగా లేదా తగిన మార్గాల ద్వారా తెలియజేయాలని కోరారు, వారి మార్గదర్శకత్వానికి అనుగుణంగా శాఖ మెరుగైన కృషి చేస్తుందని అన్నారు.

**NSD**

-------------------------

**RUSSIA-UKRAINE CONFLICT**

రష్యన్ క్షిపణులు, డ్రోన్లు - కైవ్‌తో పాటు మరో 12 ఉక్రెయిన్ ప్రాంతాలపై దాడి చేశాయి. ఈ దాడుల్లో నలుగురు పిల్లలతో సహా 19 మంది మరణించగా, మరో 60 మంది గాయపడ్డారు. ఉత్తర చెర్నిహివ్ ప్రాంతంలోని ప్రిలుకీ బాగా దెబ్బతిందని ఉక్రెయిన్ అధికారుల వెల్లడించారు. అక్కడ జరిగిన రష్యన్ దాడిలో ఒక అపార్ట్‌మెంట్ భవనం ధ్వంసమైంది. రష్యా భారీ ఎత్తున ఉద్దేశపూర్వక దాడికి పాల్పడిందని ఉక్రెయిన్ అధ్యక్షుడు వొలొదిమిర్ జెలెన్‌స్కీ అన్నారు. రష్యా బాలిస్టిక్ క్షిపణులను తిప్పికొట్టడానికి ఉక్రెయిన్‌కు అత్యవసరంగా మరిన్ని గగనతల రక్షణ వ్యవస్థలు, క్షిపణులు అవసరమని పేర్కొన్నారు. ఉక్రెయిన్ రక్షణ-పారిశ్రామిక సౌకర్యాలతో పాటు, ఒడెస్సా ప్రాంతంలోని పోర్ట్, షిప్-రిపేర్ సదుపాయాలను తమ బలగాలు లక్ష్యంగా చేసుకున్నట్లు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ తెలిపింది. ఉక్రెయిన్ కూడా రష్యా భూభాగం లోపల చమురు కేంద్రాలు, సైనిక స్థావరాలను లక్ష్యంగా చేసుకుని సుదూర దాడులను కొనసాగిస్తోంది.

**NSD**

-------------------------

**EVE IMD WEATHER**

నాగాలాండ్, మణిపూర్, మిజోరం, త్రిపురలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. ఉత్తరప్రదేశ్, బీహార్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, హిమాచల్

ప్రదేశ్‌లలో ఈరోజు ఉరుములు, మెరుపులు ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురుస్తాయని పేర్కొంది. జార్ఖండ్, ఛత్తీస్‌గఢ్, కేరళ, ఒడిశా, పంజాబ్, ఉత్తరాఖండ్, పశ్చిమ బెంగాల్, సిక్కింలలో ఈరోజు ఇలాంటి పరిస్థితులే నెలకొనే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

------------------------

**NOBEL PRIZE-CHEMISTRY**

2026 సంవత్సరానికి గాను ఫ్రెంచ్ రసాయన శాస్త్రవేత్త హెన్రీ బి. కాగన్, జపాన్ రసాయన శాస్త్రవేత్త కెంసో సోవైలకు రసాయన శాస్త్రంలో నోబెల్ బహుమతిని ప్రకటించారు. రసాయన శాస్త్రంలో వారు చేసిన సంచలనాత్మక ఆవిష్కరణలకు ఈ పురస్కారం దక్కింది. రసాయన శాస్త్రంలో విశేష పరిశోధనలు చేసినందుకు గాను వీరిని నోబుల్ బహుమతికి ఎంపిక చేసినట్లు రాయల్ స్వీడిష్ అకాడమీ ఆఫ్ సైన్సెస్ వెల్లడించింది.

**NSD**

------------------------

**SANJIO EP-1 07/10/2026**

**PM- INTEACTION GSMA**

Prime Minister Narendra Modi has interacted with Global System for Mobile Communications Association (GSMA) Board members at Seva Teerth in New Delhi ahead of the India Mobile Congress (IMC) 2026. GSMA is a global organisation unifying the mobile ecosystem, representing mobile operators and organisations across the mobile ecosystem and adjacent industries. During the interaction, the Prime Minister emphasised that technology must become a tool for inclusive and sustainable development. He stressed that democratisation of technology is essential to ensure that no section of society is left behind. He underlined the need to make technology and digital services affordable and accessible, particularly for the Global South. He highlighted the importance of taking technology to

the last mile to prevent a widening digital divide. Prime Minister Modi also highlighted the potential of Digital Public Infrastructure (DPI) as a transformative force, particularly for developing countries. Addressing the growing challenge of digital and cyber fraud, Mr  Modi said the problem requires technology-driven solutions. He suggested sustained awareness messages for users to warn people about potential fraud calls.

Prime Minister also highlighted the need for global standards and common rules for emerging technologies. On the growing threat of deepfakes and AI-generated content, the Prime Minister  suggested exploring mechanisms to allow users to immediately identify its origin.

Union Minister for Communications Jyotiraditya Scindia also attended the interaction along with Minister of State for Communications Dr. Pemmasani Chandra Sekhar and senior  government officials.

During the interaction, GSMA Board members highlighted India’s emergence as a global leader in digital and mobile connectivity. They noted the rapid expansion of 4G and 5G, the scale of Digital Public Infrastructure and the growth of India’s telecom and mobile manufacturing ecosystem.They  also appreciated India’s investment-friendly policy framework and emphasised the role of secure, resilient and trusted digital infrastructure in supporting continued digital growth.

**<><> Anand 1802**

**SANJIO EP-I 07.10.2026**

**ANNPURNA - WOMEN SAFETY**

Union Minister for Women and Child Development Annpurna Devi said that today the women of the country is playing a significant role in shaping the country’s development journey. Addressing the National Conference of Protection Officers in New Delhi, Ms Devi said, the resolve for a developed India will be realized only when the country's mothers, sisters, and daughters are empowered and safe. She stated that instilling a sense of security and dignity of the women is the first priority of the government, saying that Prime Minister Narendra Modi firmly believes that India's strength lies in its women power. The Minister highlighted that the government's shared goal is to ensure that every home is safe, and every victim receives speedy justice.

(**Byte - Annapurna Devi)**